# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**– గోరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలి**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) దేశవ్యాప్తంగా జరుగుతున్న గో సన్మార్ ఆహ్వాన అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలో హిందూ బంధువులు సనాతన ధర్మ ప్రచారకులు తాహాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశాడు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని గోరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు ఈ సందర్భంగా తహసిల్దార్ కు సమర్పించిన వినతి పత్రాన్ని గవర్నర్ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి రాష్ట్ర ప్రజలకు పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ భారతీయ జనతా పార్టీ నాయకులు సోరుపాక రమేష్ టిఆర్ఎస్ నాయకులు టేకుల నరేష్ తో పాటు హిందూ బంధువులు కొండబత్తిని అమర్నాథ్ వల్లకొండ శ్రీనివాస్ గట్ల ప్రకాష్ యంసాని ప్రసాద్ కంఠం శ్రీనివాస్ బర్కం సంపత్ కూనారపు గణేష్ గోనె విజయ్ కోటగిరి సంపత్ బొమ్మన ప్రదీప్ కంద్ర మహిధర్ చింతకింది రాజు జగదీష్ క్యాత మహేష్ నాంపల్లి ప్రసాద్ అనిల్ పేట అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్



జగిత్యాల ఎప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించని కొడుకులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో వారు తమ తల్లిదండ్రులను పోషిస్తు బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రాలు సమర్పించి వెంట తీసుకెళ్లారు జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయ కౌన్సిలింగ్ కేంద్రానికి సోమవారం జగిత్యాల మల్యాల కొడిమ్యాల ధర్మపురి గొల్లపల్లి మండల కేంద్రాలకు చెందిన కొడుకులను తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు పిలిపించి కౌన్సిలింగ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం హన్మంత రెడ్డి ప్రకాష్ రావు ఎండి యాకూబ్ రాధ కరుణ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు

**–వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ**
**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బాలల భద్రత డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు ఏప్రిల్ 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మన జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని ఈ కార్యక్రమాలను కూడా అధికారులందరూ సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

27-04-2026 రోజున 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లల కోసం ఆఫ్టర్ కేర్ కార్యక్రమం అండ్ పోలీస్ ఈగల్ ఆధ్వర్యంలో సిసిఐ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ 28-04-2026 రోజున ట టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రేమ పేరుతో మోసాల పై అవగాహన కార్యక్రమం 29-04-2026 రోజున సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం 30-04-2026 రోజున అనాథ సహాయ పిల్లల సర్వే దత్తత డ్రైవ్ పోస్టర్ కేర్ అవగాహన కార్యక్రమం 01-05-2026 రోజున 5 సంవత్సరాల లోపు పిల్లలకు పెరుగుదల లోపాలు గుర్తింపు చెవిటి మాటలు రాకపోవడం వంటి సమస్యలపై వైద్య శిబిరం ద్వారా మెడికల్ సహాయం 02-05-2026 రోజున డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు అధికారులందరూ సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజ గౌడ్ జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్ ఆర్డీవోలు జిల్లా స్థాయి అధికారులు పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం

**– ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం**
**– జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

జగిత్యాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను సోమవారం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలో స్వీయ గణనపై అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణనను రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు మొదటి విడతలో మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన రెండవ విడతలో జనాభా గణన నిర్వహిస్తారని వివరించారు ఆధునిక డిజిటల్ సాంకేతికత ద్వారా ఖచ్చితమైన పారదర్శకమైన డేటా సేకరణ జరుగుతుందని ఇందుకోసం ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు జనగణన లో భాగంగా ఈ నెల 26 నుండి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించబడిందని ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు అంతకుముందు జనాభా అధికారులు స్వీయ గణన చేసుకునే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయాలలో జనగణన అవగాహన కోసం ప్రత్యేకంగా సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయబడినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకొని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకోవడం ద్వారా మరింత అవగాహన పెంపొందించవచ్చని సూచించారు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా సెల్ఫీ పాయింటును సందర్శించి ఫోటోలు దిగారు అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజా గౌడ్ ఇతర జిల్లా స్థాయి అధికారులు సెల్ఫీ పాయింటు దగ్గర ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వయంగా వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి స్వీయ గణన పూర్తి చేసినట్లు తెలిపారు 5 నుండి 10 నిమిషాల్లో స్వీయ గణన పూర్తవుతుందని అధికారులు మరియు వారి సిబ్బంది ముందుగా తొందరగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని ఆదేశించారు అలాగే ప్రజలందరూ ఇదే విధంగా ముందుకు వచ్చి స్వీయ గణనలో ఉత్సాహంగా పాల్గొనాలని వారి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ స్వయంగా మాట్లాడుతున్న వాయిస్ సందేశాల ద్వారా జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు గ్రామాలు పట్టణాలలో ఈ వాయిస్ సందేశాలను విస్తృతంగా ప్రసారం చేసి ప్రతి ఇంటికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మే 10వ తేదీ వరకు https://sc.census.gov.in వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని తెలిపారు.

ఒక కుటుంబానికి ఒక మొబైల్ నెంబర్ ఉపయోగించి 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి సమీక్ష అనంతరం సమర్పించాలని సూచించారు వివరాలు పూర్తి చేసిన తరువాత హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఐడీ నెంబర్ వస్తుందని దానిని భద్రపరచుకోవాలని తెలిపారు మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ఈ ఐడీ నెంబర్ అందించాలని అవసరమైతే మార్పులు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు సరైన నిజమైన సమాచారం అందించాలని కోరారు జనాభా ప్రాతిపదికగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలు అవుతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా ప్రజలను కోరారు.




# కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్‌లో ముదురుతున్న అసంతృప్తి

**– నామినేటెడ్ పదవులు సీనియర్లకే ఇవ్వాలి**
**– నాయకత్వ లోపంపై సీనియర్ల ధ్వజం**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తోందని పార్టీ పటిష్టత కోసం అధిష్టానం తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక నేతలు డిమాండ్ చేశారు గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా కోమిరెడ్డి జ్యోతి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పటివరకు పార్టీకి విజయం దక్కకపోవడం ఆవేదనకరమని పేర్కొన్నారు వరుస ఓటములకు స్పష్టమైన నాయకత్వ లోపమే కారణమని విమర్శించారు ఇటీవల మెట్‌పల్లి మున్సిపల్ కో-ఆప్షన్ ఎన్నికల్లో పార్టీ వ్యవహరించిన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థికి కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వడం పార్టీ బలహీనతను బహిర్గతం చేసిందని మండిపడ్డారు సొంత అభ్యర్థిని గెలిపించుకోలేని పరిస్థితి పార్టీ అంతర్గత విభేదాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు పార్టీకి అధిష్టానం ఉన్నదా..? ఉంటే ఇలాంటి పరిణామాలు ఎలా చోటుచేసుకుంటున్నాయి. అంటూ నేతలు ప్రశ్నించారు రాబోయే నామినేటెడ్ పదవులను నలభై సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకులకే కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని పక్కన బెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వలస నేతలకు పదవులు ఇవ్వడం తగదని హెచ్చరించారు కోమిరెడ్డి జ్యోతి విజయం తర్వాత ప్రజల్లో ఆదరణ పొందే నాయకత్వం లేకపోవడంతో పార్టీ మూడో స్థానానికి పడిపోయిందని విశ్లేషించారు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 26 వార్డుల్లో కేవలం 6 స్థానాలకు మాత్రమే పరిమితమవడం పార్టీ బలహీనతను స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు నలభై ఏళ్లుగా కృషి చేసిన సీనియర్ కార్యకర్తలకు గుర్తింపు లేక ఇంటికే పరిమితమవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు నామినేటెడ్ పదవుల్లో సీనియర్లకు ప్రాధాన్యం ఇచ్చి పార్టీని బలోపేతం చేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం సీనియర్ నాయకులు షాకీర్ బర్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– టిఆర్ఎస్ జండాను ఆవిష్కరించిన దారిశెట్టి రాజేష్**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో భారత రాష్ట్రపతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జండాను ఆవిష్కరించిన దారశెట్టి రాజేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవ జండా ఎగిరిన చారిత్రక ఆత్మకు రోజని అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను సుసాధ్యం చేసిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీ దేనిని 2001 ఏప్రిల్ 27న కెసిఆర్ ఎగరవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు భయాన్ని మారుతి గ్రామ సర్పంచ్ జంగా భూలక్ష్మి ఉపసర్పంచ్ భయాన్ని లతా వార్డు సభ్యులు పార్టీ నాయకులు గడ్డం ఆదిరెడ్డి రాజశేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**– మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): ఐకెపి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో సోమవారం దులూరు బొమ్మెన తక్కళ్లపెల్లి కథలాపూర్ పెగ్గర్ల చింతకుంట గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం ఐకెపి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రత్నాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారుల వద్ద అమ్మి నష్టపోవద్దని సూచించారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సరైన ధర లబిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు . ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు కథలాపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు న్యావనంది శేఖర్ సర్పంచులు ఎండీ రజియా బేగం అజీమ్ భూపెల్లి రాజగంగారాం కుంటాల లక్ష్మి -నరేష్ చిందం సుధాకర్ నాగం భూమయ్య ఏపీమ్ రాజయ్య ఉపసర్పంచ్ లు శ్రీకాంత్ పెళ్లేపు లక్ష్మి- గంగాధర్ పోకతోట లింబాద్రి కసాడి గంగాధర్ డైరెక్టర్లు కోరం గంగాధర్ వాకిడి రాజారెడ్డి రమేష్ నాయక్ పంబాల శంకర్ మాజీ సర్పంచులు భైర మల్లేష్ ప్రతాప్ రెడ్డి లింగరావు తిరుపతిరెడ్డి గడ్డం అరుణ్ వెలిచాల లచ్చన్న లావణరెడ్డి సంజీవ్ రెడ్డి కల్లెడ శంకర్ సీసీ లు విజయనిర్మల రాజు ఏఈవో లు కార్యదర్శి లు కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామ రైతులు మహిళ సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం వెంకట్రావు పేట లో జరిగిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక సర్పంచ్ కనుముల వెంకటేష్ ఉపసర్పంచ్ గంగారెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పోతూ శేఖర్ కొత్త పెల్లి కిష్టయ్య ఎల్లల జీవన్ రెడ్డి నందు మరిపెల్లి మల్లయ్య మాట్ల సోమయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

**– న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటి?**
**– కోరుట్లలో విధులను బహిష్కరించి న్యాయవాదులు**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) సీనియర్ న్యాయవాది గంగుల సత్యార్థప్రకాశ్ పై దాడి హేయమైన చర్య అని న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఇట్టి విషయం ప్రజల్లో ఒక చర్చ మొదలైందని తెలుపుతూ సోమవారం కోరుట్ల లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఒక సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం హేయమైన చర్య అని న్యాయవ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యంగా పరిస్థితి ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు ఇప్పటికైనా దాడికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి దాడి వెనుక ఎంతటి వారున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు అనంతరం ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 24 శుక్రవారం రాత్రి ఆఫీస్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మాస్కులు ధరించి సీనియర్ న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని దాడి జరిగి మూడు రోజులు జరుగుతున్న పోలీసులు నిందితులను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బార్ అసోసియేషన్ పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో న్యాయవాదులకే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ఒక సీనియర్ న్యాయవాదిపై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఇప్పటికైనా పోలీసులు నిందితులను త్వరగా అరెస్టు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి నిందితులను పట్టుకునే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు అనంతరం బార్ అసోసియేషన్ పక్షాన కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ కు వినతి పత్రాన్ని అందజేస్తూ నిందితులను పట్టుకొని శిక్షించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్ పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ బాబు సోమవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.




# జిల్లా అభివృద్ధికి ప్రజలకు జవాబుదారీగా పనిచేద్దాం

- ప్రజావాణికి 33 ఫిర్యాదులు,
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (వుదయంప్రతినిధి)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సేవ చేయడానికి ఏర్పడిందని, ప్రతి అధికారి ప్రజల పట్ల జవాబుదారీతనంతో పనిచేయాలని నాగర్ కర్నూల్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని, జిల్లా ప్రజలు కల్మషం లేని ప్రజలని వారి అభివృద్ధికి మనమంతా కలిసికట్టుగా పనిచేద్దామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, లతో కలిసి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ చౌరస్తా నుండి 167 కే జాతీయ రహదారి లో కోల్పోతున్న ప్లాట్ల యాజమాన్యులు తమ కు చాలా తక్కువ రేట్ నష్టపరిహారం చెల్లిస్తున్నారని, ద్వారా తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మార్కెట్ రేటుకు అనుగుణంగా రేట్ పెంచి ఇవ్వాలని కలెక్టర్కు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.తను నిన్ననే జిల్లా కలెక్టర్ బాధ్యతలు తీసుకున్నానని పూర్తిస్థాయిలో అధికారుల నుండి వివరాలను తెలుసుకొని తగిన విధంగా న్యాయం చేస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమానికి మొదటిసారి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులతో మాట్లాడుతూ....... జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. మనమంతా ప్రజలకు జవాబుదారులమే. ప్రజల సమస్యలను ఆలస్యంచేయకుండా పరిష్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా స్వీకరించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. కార్యాలయాల్లో పారదర్శకత, సమయపాలన ఉండాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ తమ పనితీరును మెరుగుపరుచుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాలు లక్ష్యలకు చేరేలా కృషి చేయాలని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని, అందుకోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజావాణి ఆర్జిఐ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ,ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, జిల్లా కార్యాలయాల్లో తమ ఉద్యోగులు సకాలంలో హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం చేస్తే కఠిన చర్యలు,
- జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి
- గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సోమవారం యాసంగి సీజన్కు సంబంధించిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. నాగర్కర్నూల్ జిల్లాలో పంట సాగు విస్తీర్ణం, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సమర్థవంతంగా కొనుగోలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం 4 లక్షల 71 వేల ఎకరాల్లో పంట సాగు జరిగిందని, అందులో 2 లక్షల 4,621 ఎకరాల్లో మొక్కజొన్న, 1 లక్ష 81 వేల ఎకరాల్లో వరి సాగు జరిగినట్లు జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు కలెక్టర్కు వివరించారు. జిల్లాలో 7 లక్షల 16 వేల క్వింటాళ్ల మొక్కజొన్న, 4 లక్షల 37 వేల క్వింటాళ్ల వరి దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ........ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ధాన్యం స్వీకరించాలని సూచించారు. రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని, తూకం ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరైన తూకం యంత్రాలు అందుబాటులో ఉంచి, అవి సక్రమంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




తేమ శాతం విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను తప్పకుండా పాటించాలని, అయితే రైతులకు అనవసర ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. తేమ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని ఆదేశించారు.మొక్కజొన్న నిల్వల కోసం గన్ని బ్యాగుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని మార్క్ఫెడ్ డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఎండబెట్టేందుకు స్థలం, తాగునీటి సదుపాయం, తాత్కాలిక గోదాములు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అధికంగా మొక్కజొన్న దిగుబడి ఉన్న ఏడు మండలాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఇదిలా ఉండగా, సమావేశానికి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సన్ప్రీత్ సింగ్ గైర్హాజరుకావడంతో ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, మార్క్ఫెడ్ డి ఎం తమీన, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డీఎం సివిల్ సప్లై రాజేందర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులందరిచే స్వీయ జనగణన పూర్తి చేయాలి

**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయులందరికీ చేత స్వీయ జనగణన పూర్తి చేయించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖకు నూతన జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ఉపాధ్యాయులు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జనగణనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహ జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, జిల్లా నాయకులు సీతారాములు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, విశ్వనాథ్ రెడ్డి, డీఎస్ఓ భాను ప్రకాష్,మండల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ చిన్న నరసింహులు, మహిళా విభాగం నాయకులు పద్మావతి, నవ్య శ్రీ, వేదావతి,స్వాతి, వెంకటేష్,సాయికిరణ్ రాజేష్ భాస్కర్ శ్రీకాంత్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు

**సిద్దిపేట, ఏప్రిల్ 27 (వుదయం ):**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సోమవారం హైదరాబాద్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ రుద్రారం యాదగిరి, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దిన రుద్రారం కర్ణాకర్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నెబోయిన చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాజీపేటలో మిన్నంటిన బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు

**సిద్దిపేట , ఏప్రిల్ 27 ( వుదయం ):**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, 7వ వార్డు కౌన్సిలర్ గోవింద్ గారి శోభ రాణి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ జెండాను 9వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దికుంట రవీందర్ గౌడ్, 7వ వార్డు అధ్యక్షుడు దివిటీ బాల్ నర్సయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పార్టీ నినాదాలతో ప్రాంగణాన్ని కదిలించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు.రైతు బంధు, దళిత బంధు వంటి పథకాలతో దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు.ఎన్ని రాజకీయ కుట్రలు జరిగినా కేసీఆర్ సాధించిన అభివృద్ధిని ఎవరూ చెరిపివేయలేరని, అలాగే తన్నీరు హరీష్ రావు ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానాన్ని ఎవరూ తగ్గించలేరని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభాకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి గడపకు బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బత్తుల స్వామి, మాజీ ఎంపీటీసీ కిష్టరెడ్డి, 9వ, 8వ, 7వ వార్డుల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసిన మారుతీ



**జహీరాబాద్, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ) :**

సంగారెడ్డి జిల్లా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రతిక్ జైన్ మర్యాద పూర్వకంగా కలిశారు వీరిలో తెలంగాణ బీసీ సంక్షేమ సమితి విద్యార్థి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జట్గొండ మారుతి అంబేద్కర్ యువజన సంఘం న్యాల్కల్ మండల అధ్యక్షులు గౌని నర్సింలు పలువురు కలిసి నోట్ బుక్స్ ఇచ్చి సంగారెడ్డి జిల్లా కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రతిక్ జైన్ శుభాకాంక్షలు తెలియజేసారు

# గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కాంగ్రెస్ కు కొత్త కార్యవర్గం

- సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి
- మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశం లో స్పష్టం చేసిన ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- సమావేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి , ఎంపి సురేష్ షెట్కార్, మెదక్, జహీరాబాద్ ఇంచార్జి లు ప్రీతం, అజ్మతుల్లా లు

**సంగారెడ్డి, వుదయం ;**

ఇకపై కాంగ్రెస్ పార్టీ కి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొత్త కార్యవర్గాలు ఏర్పాటు కానున్నాయి. సోమవారం గాంధీ భవన్ లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తెలియజేశారు. సోమవారం నాడు గాంధీ భవన్ లో జహీరాబాద్ , మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి లు, డిసిసి అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, ఎంపి సురేష్ శెట్కార్, ఇంఛార్జ్ లు ప్రీతం, అహ్మతుల్లా లు పాల్గొన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ నుండి మొదలు కొని మూడు సంవత్సరాలు పూర్తి అయిన ప్రతీ ఒక్క గ్రామస్థాయి, మండల స్థాయి, బ్లాక్ స్థాయి అధ్యక్షుల ను మార్చాలని సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ఆ మేరకు ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లో సమావేశాలు నిర్వహించి కార్యవర్గాలు ఎన్నుకుని పిసిసి కి పంపాలని ఆమె తెలిపారు. ఇప్పుడు ఎన్నుకోబోయే కమిటీ వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు పనిచేస్తుందని అన్నారు. అందుకే కార్యవర్గ ఎన్నికల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని , కష్టపడే కార్యకర్తల కు ప్రాధాన్యం కల్పించాలని ఆమె కోరారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.




# తీగలకుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమం



**కోహెడ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):**

తీగలకుంటపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద సామూహిక శ్రీమంతం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత హాజరయ్యారు. అనంతరం గర్భిణి మహిళలకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో భాగంగా తీగలకుంటపల్లి శ్రీ పార్వతి పరమేశ్వర ఆలయ చైర్మన్, 7వ వార్డ్ మెంబర్ నక్క పరమేశ్వర్ రెడ్డి ఆడబిడ్డ కట్నంగా తనవంతు సహాయంగా నలుగురు గర్భిణీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.501 చొప్పున అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మ్యాకల స్వర్ణలత మాట్లాడుతూ గర్భిణీలు వైద్యుల సూచనలు పాటిస్తూ, సమయానికి పోషకాహారం తీసుకోవడం, మందులు వాడడం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో తల్లిశిశు ఆరోగ్యం మెరుగుపడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు తాడిచెట్టు అపర్ణ, మహిళా సంఘం వివో అధ్యక్షురాలు కొమ్మిడి శారద, అంగన్వాడీ సూపర్వైజర్ సాయి భవాని, అంగన్వాడీ టీచర్లు సమ్మవ్వ, రాధ, ఆయాలు, ఆశ వర్కర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల దందాపై అదనపు కలెక్టర్ ఫైర్



- జిల్లావ్యాప్తంగా తనిఖీలకు ఆదేశం

**గద్వాల, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లాలో పెట్రోల్ బంకుల ఆగడాలపై అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన కొరత పేరుతో వాహనదా రులు, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బంకులపై వెంటనే తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీ సరిహద్దు ప్రభావం, నగదు చెల్లింపు విధాన మార్పులతో సరఫరాలో కొంత జాప్యం జరిగినా, స్టాక్ ఉన్నప్పటికీ లేదని చెప్పడం సహించబోమన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ఉధృతంగా సాగుతున్న వేళ హార్వెస్టర్లు, ట్రాక్టర్లకు ఇంధనం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డీలర్లు వెంటనే అవసరమైన నిల్వలు సమకూర్చుకోవాలని సూచించారు. బాటిళ్లు, డబ్బాల్లో పెట్రోల్ విక్రయాలపై నిషేధం కొనసాగుతుందని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు.

# బాలల భద్రత – డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు ప్రారంభం






- చైల్డ్ కేర్ సంస్థల పిల్లలకు ధృవీకరణ పత్రాల జారీ

**సంగారెడ్డి, ఏప్రిల్ 27: వుదయం ప్రతి నిది**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బాలల భద్రత - డ్రగ్స్ రహిత తెలంగాణ" వారోత్సవాలు నేటి నుండి మే 2 వరకు కొనసాగనున్నాయని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. సోమవారం జిల్లాలోని 08 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో ఉన్న పిల్లలకు ధృవీకరణ పత్రాల జారీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా వారికి అవసరమైన అన్ని ప్రభుత్వ పత్రాలను సమకూర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 16 నుండి 23 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించామని వెల్లడించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తైన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను డీఆర్డీఏ శాఖ ద్వారా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.
ప్రభుత్వం అన్ని విధాలుగా ఈ పిల్లలకు అండగా నిలుస్తుందని, వారి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని చైల్డ్ కేర్ సంస్థలలో ఉన్న పిల్లలకు ప్రభుత్వ పర్యవేక్షణలో అవసరమైన అన్ని సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి వారం సీసీఐలను తనిఖీ చేస్తూ పిల్లల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన 10 మంది పిల్లలకు ఆఫ్టర్ కేర్ సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యులు వెంకటేశం, విష్ణుమూర్తి, డిసిపిఓ రత్నం, డిఎల్పిఓ అనిత, డిఎంహెచ్ఓ వసంతరావు, డీఆర్డీఏ ఎంపిటి సూర్యారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్లు యాదగిరి, లింగం, సీసీఐ ప్రతినిధులు మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు సంతోష్ చారి
- తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత

**(వుదయం ప్రతినిధి) పాపన్నపేట, ఏప్రిల్: 27**


భారత దేశంలో అత్యంత పవిత్రంగా భావించే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ సోమవారం బిజెపి పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ చారి మాట్లాడుతూ.. భారతీయులు మాతృమూర్తిగా భావించి గోవు వలన మానవాళికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, గోవును వధించడం నేరమని, గోవులం మనుగడ ప్రశ్నార్థకం అవుతున్న సందర్భంలో గోవును వధించకూడదని, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని భారతీయులంతా కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రజలందరి కోరిక మేరకు త్వరలో ప్రకటన విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బీకొండ రాములు, మండల నాయకులు లక్ష్మణ్, భూషణం, భాగేష్, మల్లేష్, గౌస్, జగదీష్, సుంకరి కిష్టయ్య పాల్గొన్నారు.

# పిడుగు పడి రెండు కోడెల మృతి

**దామరగిద్ద ఏప్రిల్ 27 ( వుదయం ప్రతినిధి)**



నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం పిడంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఈ దురుగాలులతో వర్షం కురిసి పిడుగు పడి రెండు కోడెలు ఎక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. పిడంపల్లి గ్రామ రైతు కావలి బిచ్చన్నకు చెందిన రెండు కమ్మ కోడేలు పిడుగుపాటుకు చనిపోవడంతో రైతుకు లక్ష నలభై వేల రూపాయల నష్టపోవడం జరిగింది.ఈ విషయాన్ని గ్రామంలో ఉన్న రైతులందరూ గుమిగుడి బాధతో రైతును ఓదార్చారు. కోడెలు మృతి చెందిన విషయాన్ని గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచుకు, తాసిల్దార్ కు దృష్టికి తీసుకెళ్లారు. రైతు కుటుంబాన్ని ఆదుకొని రైతుకు నష్టపరిహారం అందించవలసిందిగా భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా విద్యుత్ ప్రముఖ మహిపాల్, రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా కోరారు.



# నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్కు PRTUTS జిల్లా శాఖ శుభాకాంక్షలు

**సంగారెడ్డి, వుదయం :**

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ప్రతీక్ జైన్ను పీఆర్టీయూటీఎస్ (PRTUTS) సంగారెడ్డి జిల్లా శాఖ ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఎ. మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభు, జిల్లా గౌరవాధ్యక్షుడు తులసీరాం రాథోడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్కు పూలమొక్క, నోటుపుస్తకాలు అందజేసి జిల్లాకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా బాధ్యులను పరిచయం చేస్తూ, సంఘం విశిష్టతను వివరించారు. కలెక్టర్ నాయకత్వంలో సంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులుగా తమవంతు కృషి అందిస్తామని తెలిపారు.కలెక్టర్ ప్రతీక్ జైన్ సంఘ ప్రతినిధులను ఆత్మీయంగా ఆహ్వానించి, అందరితో కలిసి ఫోటో దిగడం పట్ల జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంగారెడ్డి, కంది, కొండాపూర్, చౌటకూర్, అందోలు, న్యాల్కల్ తదితర మండలాల ప్రతినిధులు హాజరయ్యారు.

# కన్న తల్లిని కడతెరిచిన కసయి కొడుకు

- మద్యానికి బానిసై తల్లిని కడతేసిన కొడుకు...
- ఉరి వేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కొడుకు..
- అక్క ఫిర్యాదుతో కేసు నమోదు

**తాండూర్ న్యూస్ వుదయం ప్రతినిధి ఏప్రిల్ 27:-**



మద్యానికి బానిసై తల్లికి డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో తల్లినే హతమార్చిన కసాయి కొడుకు ఈ సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపిన వివరాలు ఎల్మకన్న గ్రామానికి చెందిన మృతురాలు రుకాయ బేగం (55) సంవత్సరాలు సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పెద్ద కొడుకు షేక్ మహబూబ్ మద్యం మత్తులో ఇంటికి వచ్చి తల్లితో గొడవ పడి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వకపోవడంతో కర్రతో తలపై గొంతుపై చెవిపై బలంగా కొట్టగా ఆమె కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని తల్లి ఉరి వేసుకుని చనిపోయినట్లు చిత్రీకరించేందుకు తల్లిని ఇంట్లో చీరతో ఊరేసి చిత్రీకరించేందుకు పూనుకున్న మహబూబ్ పై అక్క మునీర బేగం ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వినోద్ రాథోడ్ తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మృతురాలు శవాన్ని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లువెల్లడించారు

